స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 75 | సోమవారం, 3 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 75 | MONDAY, AUGUST 3, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


**నల్గొండ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి దృష్టి**

• గ్రామీణ, పట్టణాభివృద్ధికి వరుస హామీలు

2 లో..





# బోనమెత్తిన లష్కర్

• సికింద్రాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు • ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు • మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## వైభవంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

హైదరాబాద్, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య):

సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నట్లు మిగతా 2లో..

# డ్రగ్స్ నుంచి యువతను కాపాడాలి

• ఇందుకోసం అందరం ఐక్యంగా పోరాడదాం • డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన ప్రధాని మోదీ • దేశవ్యాప్తంగా 100 వారాలపాటు కార్యక్రమం



న్యూఢిల్లీ: భారత్ లక్ష్య సాధనలో యువత ఆరోగ్యమే అత్యంత కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 'వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్'లో భాగంగా చేపట్టిన మాదకద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మ విశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని సూచించారు. మాదకద్రవ్యాల స్మగ్లర్లు, డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ చెప్పారు. అరెస్టులు గణనీయంగా పెరిగాయని, వేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం మిగతా 2లో..





# పొన్నం ప్రభాకర్ ఇంట్లో బోనాల విందు

• హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య):

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ అధికార నివాసంలో ఆదివా రం బోనాల వేడుకలను సంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బోనాల విందుకు రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రై ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందులో మంత్రి పొన్నం ప్రభాకర్ అతిథులను ఆప్యాయంగా ఆహ్వానించి స్వయంగా ఆతిథ్యం అందించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి మల్లమ్మ, సతీమణి మంజుల, కుమారులు పృథ్వీ, ప్రణవ్, కుటుంబ సభ్యులు, బంధువులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భక్తి, తెలంగాణ సంప్రదాయం, ఆతిథ్యానికి ప్రతీకగా నిర్వహించిన ఈ బోనాల వేడుక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఆత్మీయ సమావేశంగా నిలిచింది.



# బోనాల ఉత్సవాల్లో కేటీఆర్ ప్రత్యేక పూజలు

• ఇంజినీర్లపై వ్యాఖ్యల అంశంలో రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ • మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ • మొయినాబాద్‌లో పరామర్శ..

2 లో..

# తెలంగాణ పర్యాటకాభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం కీలకం

• మంత్రి జూపల్లి కృష్ణారావు • ఏటీఏ మహాసభల్లో పర్యాటక ప్రాంతాల దత్తతకు పిలుపు • ఎన్ఆర్ఐల సమస్యలపై ముఖాముఖి సమావేశం

2 లో..



# ప్రపంచ స్థాయికి తెలంగాణ

• ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం.. భారత్ ఫ్యూచర్ సిటీ.. • యంగ్ ఇండియాతో విద్యా రంగంలో విప్లవం.. • ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం.. మూసీకి పూర్వవైభవం.. • డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలోని తమ ప్రభుత్వం సంక్షేమా న్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా ముందుకు తీసు కెళ్తోందని, రాష్ట్ర రూపురేఖలను మారుస్తూ ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశం అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను విదేశీ ప్రతినిధులు, ఎన్ఆర్ఐలకు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లు, రాబోయే ఐదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక



వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ ప్లాన్‌ను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా ఫోర్త్ సిటీగా ముచ్చర్ల ప్రాంతంలో కాలుష్య రహిత నెట్-జీరో ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

### యంగ్ ఇండియాతో విద్యా రంగంలో విప్లవం..

పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. టాటా గ్రూప్ భాగస్వామ్యంతో రూ.2,100 కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను హైటెక్ డిజిటల్ శిక్షణా కేంద్రాలుగా మారుస్తున్నట్లుగా ఆయన వివరించారు. ఇప్పటికే మోడల్‌గా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించామని,

### ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం.. మూసీకి పూర్వవైభవం ..

హైదరాబాద్ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 75
సోమవారం
3 ఆగస్టు, 2026

# బహదూర్‌గూడలో రైతుల దీక్ష భగ్నం

- దీక్షలు చేస్తే చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక
- హెచ్చరికలను బేఖాతర్ దీక్ష కొనసాగిస్తున్న రైతులు

**శంషాబాద్, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య):** శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో బుల్లెట్‌ట్రైన్ ప్రాజెక్టు ఏర్పాటుకు రైతులు 650 భూములు ఇవ్వడానికి నిరాకరించడంతో పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి, వారి భూముల్లో అధికారులు బలవంతంగా ఫెన్సింగ్ వేసిన విషయం విదితమే. అయితే రైతులు ప్రభుత్వ చర్యను నిరసిస్తూ గత మూడు రోజులుగా నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈక్రమంలో ఆదివారం ఉదయం శంషాబాద్ సీఐ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులు బహదూర్‌గూడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతుల నిరాహార దీక్షను భగ్నం చేసేందుకు యత్నించడంతోపాటు, రైతులు ఏర్పాటు చేసుకొన్న ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో తొలగించారు. గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నదని, ఇక్కడ దీక్షలు చేయడానికి ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా దీక్షలు చేసే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, పోలీసుల హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ రైతుల అక్కడే దీక్షలకు మళ్లీ పూనుకొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# చెరువులో ముంచి చిన్నారి హత్య

- మద్యం మత్తులో తల్లి ఘాతుకం

**మన్సూరాబాద్, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య):** మద్యం మత్తులో ఉన్న ఓ తల్లి 9 నెలల తన కుమార్తెను చెరువులో ముంచి హత్యచేసిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వినోద్‌కుమార్ కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రం, బీదర్ జిల్లాకు చెందిన రవీందర్‌రెడ్డి, లోకసాని రాజేశ్వరి(34) భార్యాభర్తలు. వీరికి కుమార్తె లోకసాని అనూరాధ ఉంది. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా రాజేశ్వరి ప్రస్తుతం భర్తకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం. ఆదివారం మద్యం తాగిన రాజేశ్వరి సాయంత్రం 6:30 గంటల సమయంలో చిన్నారితో కలిసి ఎల్బీనగర్, సాగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని బైరామల్‌గూడ చెరువు వద్దకు వచ్చి, చిన్నారి అనూరాధను చెరువులో ముంచింది. కొద్దిదూరంలో ఉన్న యువకులు దీన్ని గమనించి పరుగెత్తుకొచ్చి చిన్నారిని బయటకు తీశారు. అయితే అప్పటికే చిన్నారి మృతి చెందినట్టు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి రాజేశ్వరిని అదుపులోకి తీసుకుని, మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. చిన్నారిని చంపిన సమయంలో తల్లి మద్యం మత్తులో ఉన్నట్టు ఎస్సై తెలిపారు. కాగా భర్తతో దూరంగా ఉంటున్న రాజేశ్వరి మరోవ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నట్టు సమాచారం. అతడితో గొడవ కారణంగానే చిన్నారిని హత్య చేసి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# 5న సీజేపీ కీలక సభ్యుల భేటీ

- భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన
- శంభాజీనగర్‌లోని దీప్కే నివాసమే వేదిక

**ఛత్రపతి శంభాజీనగర్, ఆగస్టు 2:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక సభ్యుల సమావేశం ఈ నెల అయిదో తేదీన ఇక్కడ జరగనుంది. ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసమే ఇందుకు వేదిక కానుందని ఆదివారం ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించేందుకు విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని నూతన ఆలోచనలు, సలహాలతో రావాలని కీలక సభ్యులకు పార్టీ సూచించింది. నీట్ పేపరు లీకేజీ విషయమై దాదాపు నెల రోజుల పాటు ఢిల్లీలో ఆందోళన చేసిన నేపథ్యంలో కుటుంబ సభ్యులతో కొంతకాలం గడపాలని కార్యకర్తలు, స్వచ్ఛందసేవకులకు విజ్ఞప్తి చేసింది. భేటీ అనంతరం కీలక సభ్యులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికపై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించనున్నారు.



# బోనమెత్తిన లష్కర్

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలందిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జనర్**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన,



అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు

# తెలంగాణ పర్యాటకాభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం కీలకం

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఏటీఏ మహాసభల్లో పర్యాటక ప్రాంతాల దత్తతకు పిలుపు
- ఎన్ఆర్ఐల సమస్యలపై ముఖాముఖి సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 2, (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ పర్యాటకాభివృద్ధిలో ప్రవాస భారతీయులు కీలక భాగస్వాములు కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) మహాసభల్లో పాల్గొన్న ఆయన, అనంతరం ఎన్ఆర్ఐ కమిటీ సభ్యులతో ముఖాముఖి సమావేశమై ప్రవాస తెలుగువారి సమస్యలు, సంక్షేమం, తెలంగాణ అభివృద్ధిలో వారి భాగస్వామ్యంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఎన్ఆర్ఐలు రాయబారులుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, వారసత్వ కట్టడాలను ఏటీఏ బృందాలు లేదా ఎన్ఆర్ఐ సంఘాలు దత్తత తీసుకుని వాటి అభివృద్ధి, పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. అమెరికా నుంచి తెలంగాణకు వచ్చే ప్రవాస భారతీయులకు అన్ని సేవలు ఒకే చోట లభించేలా హైదరాబాద్‌లో రూ.10 కోట్ల వ్యయంతో ఎన్ఆర్ఐ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ఏటీఏ చేస్తున్న సేవలను మంత్రి ప్రశంసించారు. ఎన్ఆర్ఐ కమిటీతో జరిగిన సమావేశంలో విదేశాల్లోని తెలుగు సంఘాలతో సమన్వయం, తెలంగాణలో పెట్టుబడులు, పర్యాటక రంగ అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వంతో ప్రవాసుల అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. ఎన్ఆర్ఐలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని పెంపొందించడంలో ప్రవాస తెలుగువారి పాత్ర కీలకమని పేర్కొంటూ పెట్టుబడులు, పర్యాటకం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తుందని తెలిపారు. అలాగే సమాజంలో పెరుగుతున్న ఆర్భాటపు ఖర్చులు, యువతలో వ్యసనాల వంటి సామాజిక రుగ్మతలపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు త్వరలోనే 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సామాజిక ఉద్యమంలోనూ ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.


# నల్గొండ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి దృష్టి







**హైదరాబాద్, ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం నల్గొండ జిల్లాలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నల్లగొండ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాల్సిన సమస్యలను అధికారులతో పరిష్కరించాలని ఆదేశించారు. వ్యక్తిగత సమస్యలతో వచ్చిన పలువురికి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. అనంతరం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి గ్రామాభివృద్ధిపై పలు కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా కంచనపల్లిని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మంత్రి ప్రకటించారు. రూ.11 కోట్లతో చేపట్టిన కంచనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, రూ.3 కోట్లతో నిర్మించే 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను వచ్చే దసరా నాటికి పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు, ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని 2028 నాటికి పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యా సదుపాయాలు మెరుగుపరుస్తామని, దోమలపల్లిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధికి రైస్ మిల్లులు, గోదాముల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని, మూడేళ్లలో మరో 100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్‌లో నిర్మాణంలో ఉన్న ప్రధాన డ్రైన్ పనులను పరిశీలించిన మంత్రి, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్-2 పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు రూ.64.07 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. నల్గొండ పట్టణంలోని ప్రతి ఇంటికి 24 గంటల తాగునీరు అందించే లక్ష్యంతో రూ.83 కోట్ల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగిందని, అదనంగా రూ.300 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామని, అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. జిల్లా పర్యటన ముగింపులో నల్లగొండ కార్పొరేషన్ శాంతినగర్‌లో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)



చేసుకున్నామని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే తాత్కాలిక ఉత్సాహం మీ కెరీర్, వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని అన్నారు. దేశ యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, ఇందుకోసం అన్ని రకాల డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువతకు కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి. పాఠశాలలు, కళాశాలలు, వర్సిటీల్లో అవగాహన ర్యాలీలు చేపట్టాలి. డ్రగ్స్ సమస్యను అందరం కలిసి ఐక్యంగా ఎదుర్కొందాం. డ్రగ్స్ మహమ్మారి నుంచి మన యువతను కాపాడాలి. తమ శక్తి సామర్థ్యాలను, ఆరోగ్యాన్ని యువతే కాపాడుకోవాలి. బలమైన యువశక్తి వల్లే వికసిత్ భారత్ కల సాకారం. అవుతుంది. మనం ఎల్లప్పుడూ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. మన ఇంట్లోని పిల్లలెవరైనా వ్యసనానికి బానిసలైతే, సామాజిక ప్రతిష్ట పేరుతో దానిని దాచవద్దు. అవసరమైన వారి నుంచి సహాయం తీసుకోండి. వైద్య సహాయంతో మీ బిడ్డను వ్యసనం నుంచి విముక్తి చేయడానికి ప్రయత్నించండి అని ప్రధాని మోదీ తల్లిదండ్రులకు సూచించారు. నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ పేరిట డ్రగ్స్ నిర్మూలనపై దేశవ్యాప్తంగా 100 వారాలపాటు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని కోటి మంది యువత ప్రతిజ్ఞ చేశారు.

# బోనాల ఉత్సవాల్లో కేటీఆర్ ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఆగస్టు 2, (వార్తా వేదిక సూర్య):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం బిజీగా గడిపారు. ఉదయం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఇంజనీర్లపై వ్యాఖ్యల అంశంలో తీవ్ర విమర్శలు గుప్పించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బోనాలను అధికారిక రాష్ట్ర పండుగగా ప్రకటించిందని గుర్తు చేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రూ.1,800 కోట్లతో అభివృద్ధి చేశామని, బోనాల సందర్భంగా ఆలయ కమిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అనంతరం మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఇక ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇంజనీర్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్‌గా పేర్కొనడం దేశ యువతను, విద్యార్థులను, అధ్యాపకులను అవమానించడమేనని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా విద్యార్థులు, ఇంజనీర్లు, అధ్యాపకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మౌనం ఈ వ్యాఖ్యలను సమర్థించినట్లేనని పేర్కొంటూ, యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ హెచ్చరించారు.

# ప్రపంచ స్థాయికి తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

మహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు హైడ్రావ్యవస్థను తీసుకొచ్చామని, ప్రకృతి వనరులను కాపాడేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా మూసీ నదిని శుద్ధి చేసి, పర్యాటక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఆయన వెల్లడించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు.

**రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలి..**

రీజినల్ రింగ్ రోడ్డు వేగవంతం చేయడం, మెట్రో రైలు రెండో దశ విస్తరణతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా రాబట్టడం వల్ల తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందని భట్టి విక్రమార్క వివరించారు. అమెరికాలోని తెలుగు ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.





# రంగారెడ్డి



## సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్‌కు బోనాల జేఏసీ సన్మానం

సికింద్రాబాద్, ఆగస్టు 02(వార్త వేదిక సూర్య)

వారసిగూడ గంగపుత్ర బోనాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ భూలక్ష్మి అమ్మవారి బోనాల మహోత్సవాలకు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ను జేఏసీ నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంద ఈశ్వర్, చింతకింది మల్లేష్, శెలం సాయియాదవ్, మంద వెంకటస్వామి, మంద మురళి క్రాంతి, యాద క్రాంతి, గబ్బేట రాజు, ఒగ్గు శ్రీధర్, శ్యామల శివకుమార్, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని జరగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆదివారం బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు నిబంధనల మేరకు తొలగించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అన్నారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని మంద జగన్ పిలుపునిచ్చారు.

## శంషాబాద్‌లో ఘనంగా బోనాల వేడుకలు

### పలు అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ సర్కిల్ పరిధిలో ఆషాఢ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగైన బోనాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల వేడుకలతో శంషాబాద్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి తొలి బోనం



### సమర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పర్వతాల రాజేందర్

- అడపడుచులకు చీరల పంపిణీ
- భక్తులకు అన్న వితరణ కార్యక్రమం



రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :

ఆషాఢ బోనాల మహోత్సవాలను పుర స్కరించుకుని ఆదివారం జంగంమెట్ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పర్వతాల రాజేందర్ అమ్మవారికి కుటుంబ సామెతంగా పాల్గొని తొలి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే మహిళలకు గౌరవ సూచకంగా అడపడుచులకు చీరలు పంపిణీ చేసి సత్కరించారు. ఈ సందర్భంగా పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ... బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదా, మణి శంకర్, సాయి కిరణ్, సాయి ఉదయ్, అఖిల్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం






మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 02, (వార్త వేదిక సూర్య)

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి (హైవే) అభివృద్ధి పనులకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే బీజాపూర్ రోడ్డు విస్తరణ, భూసేకరణ పనులలో తీవ్రమైన జాప్యం జరిగిందని ఎంపీ విమర్శించారు. నిజాం కాలం నాటి రోడ్డు కావడంతో, పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ రహదారి పనులను చేపడుతోందని ఆయన తెలిపారు. రోడ్ల నిర్మాణం ఆధునీకరించడం ద్వారా ప్రయాణాలు సులభం కావడంతో పాటు, భవిష్యత్తులో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకునేలా కేంద్రం పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేమే తెచ్చాం బీజాపూర్ హైవే రోడ్డు అని సోషల్ మీడియాలలో డబ్బు కొట్టుకొని తిరుగుతున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం,రాష్ట్రకార్యవర్గసభ్యులు ఎస్ . ప్రభాకర్ రెడ్డి ,డా కె శ్రీశైలం యాదవ్ ,సీనియర్ నాయకులు కె ప్రకాష్ ,ఎం నరిసింహ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి జ్ఞానేషర్,మండల అధ్యక్షులు డి చంద్రశేఖర్ రెడ్డి,మనయ్య,మునిసిప అధ్యక్షులు ఎం శ్రీకాంత్ మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# విశాఖ నుంచి హైదరాబాద్‌కు గ్రీన్ ఛానల్ ద్వారా ఊపిరితిత్తుల తరలింపు





రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :

అవయవదానంతో మరో ప్రాణానికి జీవం పోసేందుకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు ఊపిరితిత్తులను అత్యవసరంగా తరలించారు. ఇందుకోసం పోలీసులు ప్రత్యేకంగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అవయవాలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చారు.విశాఖపట్నం నుంచి ఇండిగో విమానంలో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఊపిరితిత్తులను అక్కడి నుంచి ప్రత్యేక అత్యవసర వైద్య వాహనం (టీజీ09యూ0642) ద్వారా సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రికి వేగంగా తరలించారు. అవయవ మార్పిడి ప్రక్రియలో ప్రతి నిమిషం అత్యంత కీలకమైన నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించి గ్రీన్ ఛానల్ కల్పించారు. దీంతో ఊపిరితిత్తులు నిర్ణీత సమయంలో ఆసుపత్రికి చేరగా, వైద్య బృందం అవయవ మార్పిడి ప్రక్రియను ప్రారంభించింది. పోలీసుల సమన్వయం, వైద్య సిబ్బంది అప్రమత్తతతో ఈ ఊపిరితిత్తుల తరలింపు విజయవంతంగా పూర్తైంది.

# చిట్టీల పేరుతో రూ.కోట్ల మోసం..?



బాధితుల ఆందోళన -- పోలీసుల కేసు నమోదు

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేల్‌లో చిట్టీల పేరుతో భారీ ఆర్థిక మోసం జరిగిందంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.5 కోట్ల మేర ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి అశోక్ దంపతులు పరారయ్యారని బాధితులు తెలిపారు. బాధితుల వివరాల ప్రకారం, అధిక వడ్డీ ఆశ చూపిస్తూ చిట్టీలు నిర్వహించిన అశోక్, అతని భార్య ప్రజల నుంచి భారీ మొత్తంలో నగదు సేకరించారు. అనంతరం రాత్రికి రాత్రే ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా కనిపించకుండా పోయారని ఆరోపించారు. దీంతో డబ్బులు కోల్పోయిన బాధితులు బుద్వేల్‌లోని వారి నివాసం ఎదుట పెద్దఎత్తున నిరసన చేపట్టి, తమ సొమ్ము తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, పెరుమల శాంతి, ఆమె భర్త ప్రణీత్ కూడా అధిక వడ్డీ పేరుతో డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించలేదని బాధితులు ఆరోపించారు. పలుమార్లు అడిగినా కాలయాపన చేయడంతో మోసపోయామని భావించి రాజేంద్రనగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంబంధిత వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదే సమయంలో, తమపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొంటూ అశోక్ దంపతులు కొంతమంది బాధితులపై సీసీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు.



## ఆషాడ బోనాల సందర్భంగా బాబుల్‌రెడ్డి నగర్‌లో అమ్మవారి ఘటాల ఊరేగింపు వైభవంగా

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం లష్కర్ బోనాల రోజున అమ్మవారి ఘటాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు.బజంత్రీల మేళతాళాలు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల జైజైధ్వానాల మధ్య అమ్మవారి ఘటాలను మల్లేష్ పోతురాజు తలపై మోసుకుంటూ ఊరేగించారు. పోతురాజులు కిష్టప్ప, రమేష్, బీరప్పల సంప్రదాయ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బాబుల్‌రెడ్డి నగర్‌లోని ప్రతి వీధిలో ఘటాలను ఊరేగిస్తూ అమ్మవారి ఆశీర్వాదాలు ప్రతి ఇంటికి చేరాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్, జీహెచ్ఎంసీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సెంట్రింగ్ శంకర్, మల్లేష్, హనుమంతు, కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటరమణ గుప్తా, కిషోర్, రవి, అశోక్ కుమార్, సోమ సందీప్, శేఖర్, శ్రీకాంత్, బాలరాజ్, బాలు, శ్రీశైలం, రవి, బొంబాయి రాజ్‌కుమార్, సోను తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో బాబుల్ రెడ్డి నగర్, పల్లె చెరువు, లక్ష్మీ గూడా, శాంతి నగర్ ప్రాంతాల్లో వెలసిన శ్రీ అమ్మవారి దేవాలయాల్లో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని . ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడికే జనార్ధన్, రమేష్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్, రావుల భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మణికొండ నల్లపోచమ్మ అమ్మవారికి వడిబియ్యం సమర్పించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీశ్రీ

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



ఆషాఢ మాస బోనాల సందర్భంగా మణికొండలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీశ్రీ దర్శించుకుని వడిబియ్యం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శైలజ, వందన, బిందు, కొల్ల కుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, మణికొండ ప్రాంత ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.

## స్నేహితుల మధ్య ప్రేమాభిమానాల వెల్లువ

### మాజీ కార్పొరేటర్లు - డాక్టర్ హేమ సామల, కంది శైలజ, రాసూరి సునిత, లింగాని లక్ష్మీ ప్రసన్న

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)

అంతర్జాతీయ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మహిళా నాయకులు, స్నేహితులు ఆప్యాయతల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహ బంధాన్ని మరింత బలపరిచారు. స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధమని, కష్టసుఖాల్లో తోడుండే నిజమైన స్నేహితులే జీవితానికి గొప్ప సంపద అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్నేహం అనేది కులం, మతం, హోదా, వయస్సు అనే భేదాలకు అతీతమైన పవిత్రమైన అనుబంధమని, పరస్పర గౌరవం, నమ్మకం, ఆత్మీయతతో కూడిన స్నేహ బంధాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ పాత స్నేహాలను గుర్తు చేసుకోవడంతో పాటు కొత్త స్నేహాలకు ఆహ్వానం పలకాలని, ఒకరినొకరు ప్రోత్సహిస్తూ సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.


వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 75
సోమవారం
03 ఆగష్టు 2026

# తెలంగాణలో విద్యా వ్యవస్థలో భారీ సంస్కరణలు

**- ఇకపై 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు'**
**- స్కూల్, ఇంటర్ విద్య ఒకే గొడుగు కిందకు**

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం విడివిడిగా కొనసాగుతున్న పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్యా బోర్డును ఏకీకృతం చేసి 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (టీజీఎస్ఈబీ)' ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించిన విలీన ముసాయిదా బిల్లు ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదన ప్రకారం, ప్రస్తుతం అమల్లో ఉన్న 1971 ఇంటర్మీడియట్ విద్యా చట్టం మరియు 1982 పాఠశాల విద్యా చట్టం రద్దు చేసి, ఒకే చట్టం కింద మొదటి తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యా పరిపాలనను నిర్వహించనున్నారు. ఈ కొత్త విధానాన్ని 2027–28 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్వయం ప్రతిపత్తిపై తుది నిర్ణయం పెండింగ్ : ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోర్డు స్వయం ప్రతిపత్తితో పనిచేస్తుండగా, పదో తరగతి బోర్డు పూర్తిగా ప్రభుత్వ నిధులపై ఆధారపడి ఉంది. ఈ రెండు వ్యవస్థల విలీనం తర్వాత కొత్త బోర్డు స్వయం ప్రతిపత్తితో కొనసాగాలా? లేక ప్రభుత్వ శాఖగా పనిచేయాలా? అనే అంశంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. పాలిటెక్నిక్ కళాశాలలు స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి : సాంకేతిక విద్యలోనూ ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోంది. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ, 53 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్‌బీటెట్ నిర్వహిస్తున్న పరీక్షలు, సిలబస్ రూపకల్పన, పర్యవేక్షణ బాధ్యతలు చట్ట సవరణ అనంతరం స్కిల్స్ యూనివర్సిటీకి బదిలీ కానున్నాయి. న్యాయశాఖ ఆమోదం అనంతరం ముసాయిదా బిల్లును రాష్ట్ర మంత్రివర్గం పరిశీలించి, తదుపరి అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందే అవకాశం ఉంది. ఈ మార్పులతో రాష్ట్రంలో ఒకే విద్యా బోర్డు, సమగ్ర విద్యా పరిపాలన వ్యవస్థ అమలులోకి రానుంది.

# నల్లగొండ





## స్నేహితుల మధ్య ప్రేమాభిమానాల వెల్లువ

**మాజీ కార్పొరేటర్లు - డాక్టర్ హేమ సామల, కంది శైలజ, రాసూరి సునిత, లింగాని లక్ష్మీ ప్రసన్న**

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)
అంతర్జాతీయ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మహిళా నాయకులు, స్నేహితులు ఆప్యాయతల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహ బంధాన్ని మరింత బలపరిచారు. స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధమని, కష్టసుఖాల్లో తోడుండే నిజమైన స్నేహితులే జీవితానికి గొప్ప సంపద అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్నేహం అనేది కులం, మతం, హోదా, వయస్సు అనే భేదాలకు అతీతమైన పవిత్రమైన అనుబంధమని, పరస్పర గౌరవం, నమ్మకం, ఆత్మీయతతో కూడిన స్నేహ బంధాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ పాత స్నేహాలను గుర్తు చేసుకోవడంతో పాటు కొత్త స్నేహాలకు ఆహ్వానం పలకాలని, ఒకరినొకరు ప్రోత్సహిస్తూ సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్నేహితులందరూ కలిసి ఫోటోలు దిగుతూ ఈ మధుర క్షణాలను చిరస్మరణీయంగా మార్చుకున్నారు.

## ఎంటెక్ డేటా సైన్స్ లో మొదటి ర్యాంక్ సాధించిన అగ్ని మండల రాజేశ్వరి

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి**

కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (వార్త వేదిక సూర్య) :





కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన అగ్నిమండల రాజరాజేశ్వరి గీతం హైదరాబాద్‌లో ఎం.టెక్ డేటా సైన్స్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సాయిబాబా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, కుమారి అగ్నిమండల రాజరాజేశ్వరి సాధించిన ఈ విజయం వసంతనగర్ డివిజన్‌కే కాకుండా కూకట్‌పల్లి నియోజకవర్గానికే ఆదర్శమని పేర్కొన్నారు.

గీతం యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించి, విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ మతుకుమిల్లి భరత్ చేతుల మీదుగా, అలాగే ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా గోల్డ్ మెడల్, మెమెంటో, ప్రతిభా సర్టిఫికెట్ అందజేశారు.

ఈ విషయం తెలుసుకున్న వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మరోసారి ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అగ్నిమండల రాజరాజేశ్వరి తల్లి అగ్నిమండల విజయలక్ష్మి ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. స్వయంకృషితో తన ఇద్దరు పిల్లలను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దుతూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విజయలక్ష్మి సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# పట్నం రుక్కమ్మ దశదినకర్మ



## సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)
మండల పరిధిలోని హిమాయత్ నగర్ లో జె పి ఎల్ కన్వెన్షన్ లోశాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్కమ్మ (95) దశదినకర్మ కార్యక్రమం అత్యంత భావోద్వేగ వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై, స్వర్గీయ రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందిన రుక్కమ్మ, ఇటీవల తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దశదినకర్మ సందర్భంగా వారికి నివాళులర్పించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులందరినీ సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పరామర్శించారు తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..తల్లి స్థానం ఎప్పటికీ పూడ్చలేనిదని, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వివిధ పార్టీల ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం



## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం ఆగస్టు 2 వార్త వేదిక సూర్య
ఆషాడ మాసం మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు మహేశ్వరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం, తుక్కుగూడ, సర్దార్‌నగర్, మంకాల, అమీర్‌పేట్ గ్రామాల్లోని మహంకాళి అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటల సమృద్ధితో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించాను" అని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యే,కి ఘన స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం




**కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి**
**ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలో పాల్గొన్న**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

మహేశ్వరం ఆగస్టు 2: వార్త వేదిక సూర్య
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురై ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను పూర్తిగా కాలరాసిందని ఆయన విమర్శించారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగానే గతంలో రైతులు ఢిల్లీలో చారిత్రాత్మక ఉద్యమం చేపట్టారని, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పోరాటాలన్నీ కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి––యువజన వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, కనీస వేతనాల అమలు, ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. అసంఘటిత కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మహాసభలో పాల్గొన్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, దేశంలో అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వారు అసంఘటిత రంగ కార్మికులేనని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తోందని విమర్శించారు.

కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ యజమానులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక సంఘాలు, రైతు, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యత ద్వారానే వారి హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రామస్వామి, బి.దత్తు నాయక్, శేఖర్ రెడ్డి చందు యాదవ్, కొమ్మ గళ్ళ రాజు, పబ్బతి లక్ష్మణ్, నరసింహారెడ్డి, దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి ,యాదగిరి, ఆర్టీసీ వెంకన్న, శివ చంద్రశేఖర్ అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్**

మహేశ్వరం, ఆగస్టు 02, వార్త వేదిక సూర్య
తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.. ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఆయన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానికులు మహేందర్ ముదిరాజ్ ఈశ్వర్, మల్లేష్, హరికృష్ణ, ఎట్టయ్యా, జంగయ్య, యాదయ్య, కుమార్, పరమేశ్, నరేష్, శ్రీను, కావలి జంగయ్య, మహేష్, శివ రామకృష్ణ, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నిల మధు ముదిరాజ్

మహేశ్వరం ఆగస్టు 2 వార్త వేదిక సూర్య




మహేశ్వరం కేంద్రంలో శ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాల లో ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్. హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో పిల్లాపాపలతో సుఖంగా వర్ధిల్లాలని కోరుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, పెండ్యాల సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సభ్యులు వత్తుల నారాయణ, కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నడికుడ శివ, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగుటి మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్, మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు గదగూటి ఎట్టయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు కాకి మల్లేష్ ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడి కూడా రాకేష్ ముదిరాజ్, యువ నాయకులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, ముచ్చింతల శీను కురుమ, పినామౌని శ్రీకాంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పూజలు నిర్వహించి తమ తమ మొక్కలు చెల్లించుకున్నారు.

## మూసాపేట అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం

**పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (వార్త వేదిక సూర్య) :



ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేటలో మైసమ్మ తల్లి దేవాలయం, శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయం, శ్రీ బీరప్ప స్వామి ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, రఘు, సంతోష్, వినయ్, రజనీకాంత్, ఎల్లారావు, సర్పంచ్ శ్రీను, రాజు, విజయలక్ష్మి, బాలరాజు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్



### మైలర్ దేవ్ పల్లిలో ఘనంగా బోనాల వేడుకలు

**- పలు అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ ఆషాఢ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వివిధ దేవాలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ప్రకాష్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

### వివాద కాలనీలో ఘనంగా బోనాల మహోత్సవాలు

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఆగష్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



జీహెచ్ఎంసీ శంషాబాద్ 118, 119 డివిజన్ల పరిధిలోని వివాద కాలనీలో ఆదివారం ఆషాఢ బోనాల మహోత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పి. కార్తీక్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ ఆషాఢ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్‌లో తులసి ప్రియా ఎంటర్‌ప్రైజెస్‌లో అగ్ని ప్రమాదం

రాజేంద్రనగర్, ఆగష్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ మండలం రంగారెడ్డి జిల్లా పరిధిలోని శివరాంపల్లి జాగీర్ వీకర్ సెక్షన్ కాలనీలో ఉన్న తులసి ప్రియా ఎంటర్‌ప్రైజెస్‌లో చిన్న స్థాయి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. నీటి ఆధారిత పదార్థాల వల్ల అగ్ని ప్రమాదం సంభవించినట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాద తీవ్రత పెరగకుండా నివారించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# 18 ఏళ్ల శ్రమకు ఇదేనా ప్రతిఫలం?

**ఎం టి ఎ ఆర్ యాజమాన్యంపై కార్మికుల ఆగ్రహం**

**కంపెనీ అభివృద్ధికి మేమే బలమైన పునాది మేమె**

**మా హక్కుల సాధన కోసమే ఈ పోరాటం**

**అంటూ కార్మికుల స్పష్టీకరణ**

బాలానగర్, అగస్ట్ 02 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఎం టి ఎ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ ఓ యు పరిశ్రమలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికుల ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ స్టేట్ ఫిక్స్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలో కొందరు కార్మికులు 18 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ఫిక్స్ టర్మ్ పేరుతో వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకుండా యాజమాన్యం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని అన్నారు. పదేళ్లకు పైగా సేవలందించిన కార్మికులను కూడా పర్మినెంట్ చేయకుండా పని



భారం పెంచుతూ, వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. బోనస్ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బోనస్‌ను కూడా చెల్లించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఉత్పత్తిలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికులకు "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. అదనపు పని చేయించుకుని చట్టప్రకారం డబుల్ వేతనం ఇవ్వాల్సిన చోట సింగిల్ వేతనం మాత్రమే చెల్లిస్తూ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఒత్తిళ్లు పెంచుతున్నారని తెలిపారు. అయితే, తాము కంపెనీకి వ్యతిరేకులు కాదని, ఉత్పత్తికి (ప్రొడక్షన్‌కు) కూడా ఎలాంటి ఆటంకం కలిగించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎం టి ఎ ఆర్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని కార్మికులందరూ కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధికి తమ చెమట, శ్రమ, అంకితభావంతో ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్మికులకు న్యాయం జరగాలన్నదే తమ పోరాటం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆందోళన కంపెనీకి వ్యతిరేకంగా కాదు... కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసమే అని స్పష్టం చేశారు. ఈరోజు పరిశ్రమ ఈ స్థాయికి ఎదగడానికి కార్మికుల కష్టం, నైపుణ్యం, త్యాగమే ప్రధాన కారణమని, అలాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, చట్టబద్ధమైన బోనస్ చెల్లించడం, అదనపు పనికి డబుల్ వేతనం ఇవ్వడం, పని ప్రదేశాల్లో వేధింపులకు ముగింపు పలకడం వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, లింగస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్, స్వామి, హరినాథ్, కార్మిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోసిస్, సింహాచలం, పరమేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

## ఆకన్‌పల్లి చెరువులో పడి వ్యక్తి మృతి.. కేసు నమోదు

**చింతలకుంట చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి**

**మహేశ్వరం మండలం ఆకన్‌పల్లి గ్రామంలో ఘటన.. కేసు నమోదు చేసిన పోలీసులు**

మహేశ్వరం ఆగస్టు 2 వార్త వేదిక సూర్య ,

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఆకన్‌పల్లి గ్రామ పరిధిలోని చింతలకుంట చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడు ప్రకాశం జిల్లా జంద్రపేట మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మల్లవరపు సంజయ్(38)గా పోలీసులు గుర్తించారు. జీవనోపాధి కోసం ఆకన్‌పల్లిలో ఉంటున్న తన సోదరి యేసమ్మ వద్దకు మూడు రోజుల క్రితం వచ్చిన సంజయ్ ఆదివారం చేపల వేటకు వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి చిన్నప్పటి నుంచి ఫిట్స్ (మూర్ఛ) సమస్య ఉన్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఘటనపై మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## మృతిని కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

గట్టుప్పల.ఆగస్టు 2.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో ఇటీవల చేనేత కార్మికుడు పిల్లలమర్రి స్వామి నారాయణ గుండెపోటుతో మృతి చెందడం తో చేనేత పారిశ్రామిక సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వారికి అండగా చేనేత పారిశ్రామిక సంఘ కమిటీ అధ్యక్షులు కర్నాటి లింగయ్య కమిటీ సభ్యులు 10.000 పది వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.భవాండ్ల శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం,కర్నాటి విరేశం పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జ్ఞాన యజ్ఞం

**రఘునందన స్వామి ఆరాధన ఉత్సవాల్లో భక్తుల వెల్లువ**

గట్టుప్పల.ఆగస్టు 2.వార్త వేదిక సూర్య:

మండలంలోని తెరటుపల్లి గ్రామ శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 41వ, శ్రీ రఘునందన స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీమద్భగవద్గీత--విష్ణు సహస్రనామ జ్ఞానయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్ఞానయజ్ఞం శిష్యబృందం, నిర్వహణ కమిటీ, గ్రామ భక్తసమాజం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా శ్రీ నిత్యశుద్ధానందగిరి స్వామి,రామదూత ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివానందగిరి స్వామి వారి చేతుల మీదుగా ప్రణవ పతాకావిష్కరణ, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివాలయంలో భవాని శంకర స్వామికి రుద్రాభిషేక బిల్వార్చనలు పూజలు నిర్వహించారు.

?అనంతరం సామూహిక శ్రీమద్భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, గీతా గాన యజ్ఞం, ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. స్వామీజీల ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి.

బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మతో పాటు పలువురు స్వామీజీలు మంత్రోచ్చారణలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామీజీలను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తేలుకుంట లక్ష్మయ్య, శ్రీరామదాసు సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి పరకాల యాదగిరి, గంజి చిన్న మారయ్య, వీరమల్ల యాదయ్య, తేలుకుంట మోహన్‌దాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలుకూరి వెంకటేశం, కార్యదర్శి వర్కాల అశోక్, పద్మశాలి కుల పెద్దలు కర్నాటి సుదర్శన్, వర్కాల ధనుంజయ, మారయ్య, నరసింహ, రవి మాజీ ఎంపిటిసి సత్తయ్య, నేలశీటి స్వామి, తేలుకుంట చెన్నయ్య కుమారులు, లక్ష్మయ్య, హరినాథ్, సోక్కయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## తైక్వాండో బెల్ట్ టెస్ట్ లో 150 మంది ప్రమోట్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య )




నల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్, విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నల్గొండ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ టెస్ట్‌ను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ ఎ. ప్రవీణ్ కుమార్, చీఫ్ ఎగ్జామినర్స్ మాస్టర్ విష్ణు, ఈ మాస్టర్ శ్రీహరి, మాస్టర్ హరీష్ , మాస్టర్ వసీం పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎ.రవి కుమార్, డా.కడిమి లావణ్య, హరినాథ్,బేగ్ సర్ పాల్గొన్నారు. వివిధ బెల్ట్‌లకు చెందిన 150 కి పైగా విద్యార్థులు పాల్గొని తదుపరి స్థాయి బెల్ట్‌కు ప్రమోట్ అయ్యారు. విద్యార్థులను పూంసే, క్యోరుగి, బేసిక్ బ్లాక్స్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ లలో పరీక్షించారు. అందరు విద్యార్థులు అత్యుత్తమ క్రమశిక్షణ, అంకితభావం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జామినర్లు విద్యార్థుల ప్రదర్శనను అభినందించి, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మాస్టర్ మహ్మద్ యూనుస్ కమాల్, మాస్టర్ నసీరుద్దీన్, రణధీర్, రేష్మ విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీ సీనియర్ ప్లేయర్స్ నిర్వహించారు.ప్రమోట్ అయిన విద్యార్థులందరికీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

## అబాకస్ ద్వారా విద్యార్థుల్లో వేగవంతమైన ఘనన నైపుణ్యాలు

**ఆదిరెడ్డి సీఐ నల్లగొండ**

**అబాకస్ అంక గణితంలో నల్లగొండ విద్యార్థుల ప్రతిభ**

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య )

అబాకాస్ శిక్షణ ద్వారా పిల్లల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి వేగవంతమైన గణన నైపుణ్యాలు పెరుగుతాయని నలగొండ టూ టౌన్ సిఐ కె ఆదిరెడ్డి తెలిపారు .ఆదివారం నల్లగొండలోని ఎస్ఐపి అబాకస్ లో ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రాడాజీ పోటీలో నల్లగొండ నుంచి పాల్గొన్న విద్యార్థులకు అద్భుత ప్రతిభ కనబరిచారు వారికి నేడు సిఐ ఆది రెడ్డి గారు ట్రోఫీలు అందజేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ ద్వారా పిల్లలలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్య లో రాణించాలని అన్నారు. మాదక ద్రవ్యాల కు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థుల నడవడిక ఉండాలని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వవద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. సోషల్ మీడియాకు



దూరంగా పిల్లలు ఉండాలని అన్నారు. నల్లగొండ అబాకస్ ఇంచార్జి భవానీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రన్నరపుగా రిషిదర్ ,హరిణి, విరాట్ అజితేష్ రెడ్డి, మరియు ముప్పై ఐదు మంది విద్యార్థులకు రాష్ట్ర అవార్డులు వచ్చాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ గా నల్లగొండలో అబాకస్ ఇనిస్ట్యూట్ నడుస్తుందని అన్నారు. విద్యార్థులు వేగవంతమైన లెక్కలు చేస్తారని అన్నారు. అబాకస్ ద్వారా కాన్సన్ట్రేషన్ మెమరీ పవర్ పెరుగుతుందని ఇది స్కూల్ ఎడ్యుకేషన్ కు సపోర్టుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా దేవేందర్ రెడ్డి యశ్వంత్ ,యువిన్ రెడ్డి, స్వాతి కృష్ణ,గిరిబాబు ఎల్లయ్య వెంకటరెడ్డి, పరమేష్ కృష్ణ సుధీర్ రెడ్డి అబ్బాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువ జెఏసి నాయకుడు కేళమాల ధశథరం ఆకాల మరణం తీరని లోటు

నాగర్ కర్నూల్ ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామంలోని తెలంగాణ యువ జెఏసి నాయకుడు కేళమాల ధశథరం ఆకాల మరణం తీరని లోటు స్మశాన వాటికలో ఆయన యొక్క సమాధిపై పూలమా వేసి నివాళులు అర్పించిన ఎస్సీ ఎస్టీ బీసీ ఓబిసి మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాడు.ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారుడు విద్యార్థుల దశ నుంచి కూడా ప్రజల పక్షాన నిలబడి వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎన్ని కష్టాలు వచ్చిన పోరాట మాత్రం ఆపకుండా ఉద్యమంలో ఉన్న వ్యక్తి మరణించడం కుటుంబానికి కాదు తెలంగాణ ప్రజలకు దూరం కావడం చాలా బాధాకరం పుట్టుక సావు సావు సాగమే కానీ సమాజంలో చేసిన సేవలు గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు స్నేహితులు నివాళులు అర్పించారు.

# ఆగష్టు 6 న జరిగే మహ ధర్నాను జయప్రదం చేయండి

**ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ పిలుపు**

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం సి.ఐ.టి.యు జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులతో ఈనెల 6 న హైదరాబాద్లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ ధర్నా నిర్వహిస్తామని అన్నారు. అధికారంలోకి రాకముందుకు విద్యార్థుల సంక్షేమం, విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి విద్యార్థులను మోసం చేశారని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ఒకపక్క కోర్ట్ మొట్టి కాయలు వేస్తున్న ప్రభుత్వంలో ఏమాత్రం చెనం లేదని అందుకే ఈ మహ ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి వద్దనే ఉన్న విద్యాశాఖ పరిస్థితి




విధంగా ఉంటే ఆ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య సంస్థలలో సౌకర్యాలు విద్యార్థుల సమస్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై విద్యార్థిలోకం తిరగబడి పోరాడితేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థుల స్కాలర్షిప్లు విడుదలవుతాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మరియు ఉన్న కేసీఆర్ మెడలు వంచిన చరిత్ర విద్యార్థి లోకానికి అనుకుందని అన్నారు.విద్యార్థు లతో పెట్టుకున్న ప్రభుత్వం బతుకు పెట్టలేదన్న చరిత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్చిపోద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు రావడం లేదని అన్నారు. భవిష్యత్తులో స్కాలర్ షిప్ నెంబర్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై బలమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, కుర్ర సైదా నాయక్ , కోరే రమేష్,బుడిగ వెంకటేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 75
సోమవారం
03 ఆగష్టు 2026



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాగర్ కర్నూల్ ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :
ఊర్కొండ మండల పరిధిలోని ని ఊరుకోండపేట గ్రామానికి చెందిన పోలే పెద్ద రామయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండపేట ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి గ్రామ 9వ వార్డు సభ్యులు కప్పెర సురేందర్, దేవాలయ ధర్మకర్త రాజేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ ,ఆంజనేయులు మల్లేష్ ,శ్రీను,నరసింహ, భాస్కర్ పాల్గొన్నారు.

## దివ్యాంగుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నాగర్ కర్నూల్ ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య ) :



బిజినపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బుక్కరాజు ఇటీవల మృతిచెందగా,ఆ కుటుంబాన్ని జిల్లా వికలాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నారందాసు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ముల్గర పరుశరాములు పరామర్శించి, సంఘం తరపున 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ఇంటి వద్ద అందజేశారు. వికలాంగుల పరిరక్షణ సమితి వికలాంగుల సంఘంలో సభ్యత్వం ఉన్న వికలాంగులు ఆపదల ఉన్న ప్రతి ఒక్కరికి సంఘం ఆర్థికంగా అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటస్వామి,బింగి నరేష్,శ్రీదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కొల్లూరి వెంకటేష్ పోలీస్, సర్పంచ్ రంజిత్ కుమార్..


మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 2(వార్త వేదిక సూర్య ):



యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన కోస్గి చక్రమయ్య ఇటీవల ఆవు దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసిన కొల్లూరి వెంకటేష్ పోలీస్, కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిర్వహణకు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ కూడా మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానికులు వారి సేవాభావాన్ని అభినందించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ హన్మంత్ నాయక్, ఆంజనేయులు, హన్మంత్, రఘు, రమేష్, రాములు, మాజీ సర్పంచ్ ఆశన్న, మక్సుద్, కోస్గి వెంకటయ్య, కొన్నిటి చెన్నయ్య, కృష్ణ, అరుణ్, వార్డ్ నెంబర్ బాలయ్య, సుక్కయ్య, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య ):




మహబూబ్‌నగర్ పట్టణంలోని బీకే రెడ్డి కాలనీలోని ఐఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆర్టీసీ విభాగానికి చెందిన మేకల విజయబాబు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎర్ర శేఖర్, మేకల విజయబాబును శాలువాతో ఘనంగా సన్మానించి, ఆర్టీసీ శాఖలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయులు విజయబాబుకు శుభాభినందనలు తెలియజేస్తూ, ఆయన ప్రజా సేవలో చేసిన కృషిని ప్రశంసించారు. భవిష్యత్ జీవితంలో ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 20 ఏళ్లుగా చెక్కుచెదరని స్నేహబంధం



## ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య ):
కాలం మారినా, జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినా తమ స్నేహబంధం చెక్కుచెదరకుండా కొనసాగిస్తున్న ఆరుగురు స్నేహితులు ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదర్శంగా నిలిచారు. స్థానిక డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2005--2008 విద్యా సంవత్సరాల్లో ఎంపీసీ , ఎంపీసీఎస్ కోర్సులు చదివిన శ్రీధర్, ప్రసాద్, నరేష్, విష్ణు, శివ, కొండల్ అనే ఆరుగురు స్నేహితులు గత 20 ఏళ్లుగా ప్రతి ఫ్రెండ్‌షిప్ డే రోజున ఒకే రకమైన వస్త్రధారణతో కలుసుకుంటూ తమ స్నేహానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన వారు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అనంతరం కళాశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనాటి అనుభవాలను పంచుకున్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకుని, భవిష్యత్తులో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

సర్ప సంరక్షణ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించిన స్నేహితులను తెలంగాణ బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య అరుదైన ఔషధ మొక్కలను బహుకరించి సత్కరించారు. అనంతరం స్నేహితుల బృందం డా. బి. సదాశివయ్యను ఘనంగా సన్మానించింది. ఇరవై సంవత్సరాలుగా స్నేహబంధాన్ని నిలబెట్టుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పూర్వ విద్యార్థులు తమ కళాశాలను సందర్శించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని డా. బి. సదాశివయ్య తెలిపారు.

# పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



## ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 02 ( వార్త వేదిక సూర్య)
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ పట్నం నరేందర్ రెడ్డి తల్లిగారైన రుక్కమ్మ గారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల రుక్కమ్మగారు మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి రుక్కమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం, పట్నం నరేందర్ రెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఇలాటి సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని శ్రీమతి రుక్కమ్మకి నివాళులు అర్పించారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపి - ఈటల రాజేందర్

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)
తెలంగాణ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాఢ బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు



భారీగా తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తుల గోవింద నామస్మరణలు, జై మహంకాళి నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగగా, బోనాల సంబరం భక్తి, సంప్రదాయం, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందాని పేర్కొన్నారు.



## అంబర్‌నగర్ తోప్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమం

సికింద్రాబాద్, ఆగస్టు 02(వార్త వేదిక సూర్య)
అంబర్‌నగర్ తోప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘటాల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్టిమోర్లో ఎన్ఆర్ఐ కమిటీతో జూపల్లి

ఆగస్టు02వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :
అమెరికాలోని బాల్టిమోర్లో జరుగుతున్న అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మహాసభల సందర్భంగా మంత్రి జూపల్లి ఎన్ఆర్ఐ కమిటీ సభ్యులతో ముఖాముఖి సమావేశమయ్యారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసుల (ఎన్ఆర్ఐలు) సమస్యలు, సంక్షేమం, తెలంగాణతో వారి అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిటీ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు





# మహబూబ్‌నగర్



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 2 (వార్త వేదిక సూర్య ):
రాజాపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన గుర్రంపల్లి యాదయ్య గౌడ్ (56) అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన అభిమన్యు రెడ్డి, అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుళ్ల అనూష మల్లేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, గుళ్ల వెంకట్రాములు, గుర్రంపల్లి ఆంజనేయులు గౌడ్, గుర్రంపల్లి వెంకటేష్ గౌడ్, తాళ్లగడ్డ రాజు గౌడ్, గుర్రంపల్లి రాజు గౌడ్, డోప్ప కేశవులు, హరీష్ గౌడ్, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, నమ్మకం, ఆప్యాయతకు ప్రతీకగా స్నేహితుల దినోత్సవం : సయ్యద్ రూహి, పార్వతి

సికింద్రాబాద్, ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య)



అంతర్జాతీయ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా స్నేహ బంధాల సందడి కనిపించింది. యువత, విద్యార్థులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తమ స్నేహితులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టి, బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహం అనేది కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతమైన పవిత్ర బంధమని వారు తెలిపారు. పరస్పర నమ్మకం, గౌరవం, సహకారం ఉన్న చోటే నిజమైన స్నేహం నిలుస్తుందని, యువత ఈ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

## కరెంట్ షాక్తో బర్రె మృతి

ఆగస్టు02వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



గోపాల్పేట మండలం చెన్నూరులో ఆదివారం పెద్ద నాగన్నకు చెందిన బర్ల షెడ్డులో కరెంట్ షాక్తో రూ.1.30 లక్షల విలువైన బర్రె మృతి చెందింది. బర్రెల అరుపులు విని నాగన్న నిద్రలేచి చూడగా రెండు బర్రెలు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి మిగతా బర్రెలను బయటకు తీసుకువచ్చారు. అప్పటికే ఒక బర్రె మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న విద్యుత్ లైన్మెన్ పరిశీలించారు.

## ఆ ఆసుపత్రిని పీహెచ్సీగా మార్చాలి

ఆగస్టు02వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీహెచ్సీగా మార్చాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర మాట్లాడుతూ.. ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ ఆరు నెలల క్రితం హామీ ఇచ్చినా అమలు కాలేదని ఆరోపించారు. వెంటనే ఆసుపత్రిని పీహెచ్సీగా మార్చాలని డిమాండ్ చేశారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో
# ఆగస్టు 10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి**

**వలిగొండ: ఆగస్టు 2 ( వార్తావేదిక సూర్య )**
నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు . ఆదివారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో "జైల్ భరో" కార్యక్రమ విజయవంతం కోసం ముద్రించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవా పొందాలు చేసుకుని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలు న్నాయన్నారు భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి



మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరలు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,సిఐటియు హమాలి నాయకులు వడ్లకొండ శంకరయ్య, నాయకులు ఈర్ల రమేష్, రాములు,యాదగిరి, మారబోయిన సతీష్, ప్రశాంత్, వడ్డేమాన్ వెంకటయ్య, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ఉప్పలమ్మ ఆలయంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 02, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని భారత్ టాకీస్ ఎదుట ఉన్న ఉప్పలమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ సుదగాని సరిత రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిగా వర్షాలు పడాలి. ప్రశాంత వాతావరణంలో అందరూ మంచిగా బోనాలు పండుగ జరుపుకోవాలని. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హీరేకర్ నాగరాజు, మోహన్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ నెలకొని బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.



## ఘోర రోడ్డు ప్రమాదం.. రైల్వే ఉద్యోగి మృతి

**భువనగిరి, ఆగస్టు 2: వార్త వేదిక సూర్య :** భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సింగనగూడెం చౌరస్తా లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైల్వే ఉద్యోగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగన్నగూడెం గ్రామానికి చెందిన గద్దె దశరథ (51) తన ద్విచక్ర వాహనం (టీఎస్ 24-ఈవీ 0173)పై రోడ్డు దాటుతుండగా, వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ డీసీఎం వాహనం అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి బైక్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దశరథ తీవ్ర గాయాలపాలై ఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతుడి కుమారుడు గద్దె తరుణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేస్తూ, నిర్ణీత వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలను అనుసరించాలని సూచించారు. అలాగే రోడ్డు దాటే పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.



## పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్‌లో
# జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం

**- ఏఐవైఎఫ్**

**వలిగొండ: ఆగస్టు 2 ( వార్తావేదిక సూర్య )**
అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు.

అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిష నరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తు న్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగి ందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో



జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబో యిన శివ సాయి, ఫణి ధర్, పాల్గొన్నారు.

## చాడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**- సంఘం అధ్యక్షుడిగా గంధమల్ల దిలీప్ ఏకగ్రీవ ఎన్నిక**

**- అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి**



**మోటకొండూరు, ఆగష్టు 2(వార్త వేదిక సూర్య):-**
మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం గ్రామ యువకులు, పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కార్యవర్గం పదవీకాలం ముగియడంతో, సంఘం సభ్యులంతా ప్రత్యేకంగా సమావేశమై నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు, బహుజనుల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని యువతను ఐక్యం చేస్తూ, విద్యాభివృద్ధికి మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామ అభివృద్ధిలో యువజన సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడు గంధమల్ల దిలీప్ ఉపాధ్యక్షులు పంగా సాయితేజ, పట్నం పవన్,ప్రధాన కార్యదర్శి గంధమల్ల పవన్ కుమార్,సెక్రటరీ ,వంగపల్లి పవన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్మల రాజేష్,సలహాదారులు గంధమల్ల శ్రీనివాస్, వంగపల్లి దేవేందర్, పంగా చిరంజీవి, బర్మల ప్రభాకర్, మంగ బిక్షపతి, అబ్రహం, ముస్త్యాల శ్రీకాంత్, ముస్త్యాల కృష్ణ లు ఎన్నిక కాగా. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు మహేష్ తో పాటు గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## బీఎస్పీ ఆత్మకూరు సెక్టార్ అధ్యక్షుడు సుంకిశాల పాండు

**- ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**ఆలేరు నియోజకవర్గం/వార్త వేదిక సూర్య :-**
తనపై నమ్మకంతో ఆత్మకూరు సెక్టార్ బీఎస్పీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామికి నూతన సెక్టార్ అధ్యక్షుడు సుంకిశాల పాండు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సెక్టార్ పరిధిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వెంటనే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలే గద్దె దించే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన హెచ్చరించారు.



## ఆగస్టు 5న ఎన్ఎఫ్ఐడబ్లు జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలి

**- మహిళల హక్కులు, రిజర్వేషన్ల సాధనకై పోరాడాలి**

**- ఎన్ ఎఫ్ ఐ డబ్లూ మోటకొండూరు మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ**

**- ముత్తిరెడ్డిగూడెంలో మహాసభ 6 కరపత్రాల ఆవిష్కరణ**

**మోటకొండూరు, ఆగష్టు 2(వార్త వేదిక సూర్య):**
మహిళలపై జరుగుతున్న దాడులు, అణచివేతను ప్రశ్నించడంతో పాటు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 5న ఆలేరులోని ఆర్యవైశ్య భవనంలో జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో మహాసభ కరపత్రాలను ఆమె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల పరిస్థితి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదన్నారు. వరకట్న వేధింపులు, గృహహింస, అత్యాచారాలు, సైబర్ నేరాలు, భ్రూణహత్యలను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో మహిళల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం భవిష్యత్తు ఉద్యమాలకు ఈ నాలుగో మహాసభ పోరాట వేదిక కానుందని తెలిపారు. కావున జిల్లాలోని మహిళలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు పశువుల కలమ్మ, దూసేటి అందాలు, పంతులు లక్ష్మి, ఎరకల మమత, హేమలత, వంగరక్క అండాలు, కొప్పుల లావణ్య, గంగం పోనీ, మంగమ్మ, ఆడెపు లక్ష్మి, పంతుల నరసమ్మ, కందుల లక్ష్మి, పంతుల జానమ్మ తదితరులు పాల్గొన్నారు.



## హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

**- బీఎస్‌పీ చాడ సెక్టార్ అధ్యక్షుడు గంధమల్ల రామ్‌నర్సయ్య**

**- ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**మోటకొండూరు, ఆగష్టు 2(వార్త వేదిక సూర్య):-**మండల పరిధిలోని చాడ సెక్టార్ బీఎస్పీ అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామికి నూతన సెక్టార్ అధ్య క్షుడు గంధమల్ల రామ్‌నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సెక్టార్ పరిధిలో పార్టీని బలో పేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని ఆయన విమర్శించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వెంటనే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలే గద్దె దించే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన హెచ్చరించారు.



## ఘనంగా పోచమ్మ తల్లి కళ్యాణోత్సవం

**భువనగిరి, ఆగస్టు 2, వార్త వేదిక సూర్య :**
భువనగిరి పట్టణంలోని 25వ వార్డు బహర్‌పేట్‌లో కొలువై ఉన్న గ్రామదేవత పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం పోచమ్మ తల్లి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బహర్‌పేట్ పోచమ్మ తల్లి దేవాలయం నుంచి కోట మైసమ్మ, నల్ల పోచమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలకు సంప్రదాయబద్ధంగా సమర్పణలు చేశారు. అనంతరం పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లుగానే ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒగ్గు మల్లేశం తన బృందంతో పోచమ్మ తల్లి కళ్యాణాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించగా, పట్టణానికి చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేరు శ్రీలత, కాలేరు వినోద్ కుమార్, మాయ దశరథ్, రత్నాపురం బలరాం, రత్నాపురం శ్రీశైలం, పొత్తంశెట్టి మంజుల, చల్లగురువుల కృష్ణవేణి, పూల శ్రీనివాస్ గుప్తా, పులిగిల్ల రామ్మోహన్ గుప్తా, అంజన్న, కిరేకర్ శ్రీనివాస్, గంగిశెట్టి నాగరాజు, కాలేరు లక్ష్మణ్ రావు, బెండ ఆంజనేయులు, నల్లవెల్లి శివ, సుజిత్ సింగ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేశపాక సుదర్శన్ ఎన్నిక



**వలిగొండ ఆగస్టు 2 (వార్తావేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గా దేశపాక సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 75 || సోమవారం || ఆగస్టు, 3, 2026



# యాదాద్రి భువనగిరి

# ఆందోల్ మైసమ్మ దేవాలయంలో బోనాలు

**చౌటుప్పల్ ఆగస్టు 2 వార్త వేదిక సూర్య** యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉత్సవంలో భాగంగా చండీ హోమం బోనాలు శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి ఉప్పలమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి ఉత్సవ విగ్రహం గ్రామ సేవ రథోత్సవం ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవంలో భాగంగా అమ్మవారి సర్కార్ బోనం శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి , కార్యనిర్వాహ ణాధి కారి సల్వాది మోహన్ బాబు అమ్మవార్కు బోనాలు నైవేద్యం సమర్పించారు. హైదరాబాదుకు అతి దగ్గరలో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం ఉండటం వలన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి బోనాలు మరియు ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం దాత కొమిరిశెట్టి విజయ్ కుమార్ శిరీష దంపతులు ఏర్పాటు చేశారు. మైసమ్మ దేవస్థానం భక్తులు అధికంగా రావడం వలన చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చేసి భక్తులను వరుస క్రమంలో లైన్లో ద్వారా అమ్మవారి దర్శనం ఏర్పాట్లు ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో భక్తులను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ధర్మకర్తల మండలి సభ్యులు ఈడుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నే మహేందర్ రెడ్డి, దౌడీ రాజేష్ పన్నాల, మహేందర్ రెడ్డి, ధేప రాజీవ,పంతంగి రమేష్, జొన్నగంటి దాసు, చిట్టెంపల్లి సబిత, వల్లూరి శివప్రసాద్ శర్మ గ్రామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**పోచంపల్లి : ఆగస్టు 2 ( వార్తావేదిక సూర్య ):** పోచంపల్లి మండల పరిధి లోని గౌస్‌కొండ గ్రామ ంలో ఉజ్జయిని మహం కాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోనాల ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపిన పోత్నక్ ప్రమోద్ కుమార్



**భువనగిరి ఆగస్టు 2,వార్తా వేదిక సూర్య :** ఫ్రెండ్షిప్ డే సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి, శాలువాతో ఘనంగా సన్మానించి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, “స్నేహం అనేది రక్త సంబంధం కాదు... మనసులను కలిపే అద్భుతమైన బంధం. స్నేహ బంధాన్ని మించిన బంధం మరొకటి లేదు. స్నేహితుడు తప్పు చేసినప్పుడు తప్పు అని చెప్పి, మంచి మార్గంలో నడిపించే వాడే నిజమైన స్నేహితుడు. నా జీవితంలో భాగమైన ప్రతి స్నేహితుడికి హృదయపూర్వక ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్. పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికైన సర్పంచ్‌ను విస్మరించడం ప్రజాస్వామ్యానికి అవమానం

**శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థాన ఈవో వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం**

**గిరికి నిరంజన్ గౌడ్ దండు మల్కాపురం సర్పంచ్**

**చౌటుప్పల్ ఆగస్టు 2 (వార్తా వేదిక సూర్య)**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం బోనాల జాతర సందర్భంగా గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన గ్రామ మొదటి పౌరుడు, సర్పంచ్‌ను పూర్తిగా విస్మరించి ఇతరులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం తీవ్ర అభ్యంతరకరమని దండు మల్కాపురం సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న దేవస్థాన ఈవో ప్రజాస్వామ్య సంప్రదాయాలు, అధికారిక ప్రోటోకాల్‌ను పాటించకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధిని పక్కన పెట్టి వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యగా అని పేర్కొన్నారు. ఈవో వ్యక్తిగత అభిరుచులు లేదా రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా, రాజ్యాంగబద్ధమైన విధులు, అధికారిక మర్యాదలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.గ్రామ ప్రజల తీర్పుతో ఎన్నికైన సర్పంచ్‌కు కనీస గౌరవం ఇవ్వకుండా, ఎలాంటి అధికారిక హోదా లేని వ్యక్తులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని విమర్శించారు. అధికార యంత్రాంగం రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ, దేవస్థాన కార్యక్రమాల్లో అధికారిక ప్రోటోకాల్, ప్రజాస్వామ్య మర్యాదలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా “వాము (కుమ్మరుల బతుకు చిత్రాలు)” పుస్తకావిష్కరణ




**భువనగిరి, ఆగస్టు 2,వార్త వేదిక సూర్య :** కుమ్మరుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబి ంచే “వాము (కుమ్మరుల బతుకు చిత్రాలు)” పుస్తకాన్ని ఆవిష్కరణ ఆదివారం భువనగిరిలో శ్రీ దరిపల్లి అనంత రాములు ఆడిటోరియంలో ఘనంగా ఆవిష్కరించారు. డాక్టర్ అట్టెం దత్తయ్య సంపాదకత్వంలో, ధ్రువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “తెలంగాణ బీసీ కథలు” శ్రేణిలో రెండో గ్రంథంగా ఈ పుస్తకం వెలువడింది.కుమ్మరుల సంప్రదాయ వృత్తికి ప్రతీకగా మట్టి కుండలో దాచిన పుస్తకాన్ని ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి, కోటి, హైదరాబాద్‌కు చెందిన ఆచార్య రవిశంకర్ ఆవిష్కరించగా సభికులు హర్షధ్వానాలతో స్వాగతించారు. ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథి ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తి ఆధారిత సమాజాల చరిత్రను సాహిత్య రూపంలో భద్రపరచడం ఎంతో అవసరమని, “వాము” వంటి గ్రంథాలు భావితరాలకు చారిత్రక ఆధారాలుగా నిలుస్తాయని అన్నారు. ఆచార్య వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుమ్మరుల జీవన విధానం, సంస్కృతి, వృత్తి వైభవాన్ని ఈ గ్రంథం చక్కగా ఆవిష్కరించిందని, పరిశోధకులు, విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరుల కళా వైభవం, శ్రమజీవుల జీవన గాథలు, ఆత్మగౌరవాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తోందని, ప్రతి కుమ్మర కుటుంబంలో ఈ గ్రంథం ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్, ఎదునూరి మల్లేశం, డాక్టర్ వాసరవేణి పరుశురాములు, రచయిత్రి నాంపల్లి సుజాత మాట్లాడుతూ సంప్రదాయ వృత్తులను భావితరాలకు పరిచయం చేయడంలో “వాము” గ్రంథం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో సహ సంపాదకులు ఎం. విప్లవ్ కుమార్, బొల్ల ప్రవీణ్ కుమార్, సీపతి కార్తీక్, ముష్టి నవీన్, సమన్వయకర్త ఎదునూరి వెంకటేష్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా నాయకులు, 17 మండలాల ప్రతినిధులు, వివిధ గ్రామాల కుమ్మర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అతిథులు, రచయితలు, సంపాదక బృందాన్ని దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కుమ్మరుల చరిత్ర, సంస్కృతిని భావితరాలకు అందించే దిశగా “వాము (కుమ్మరుల బతుకు చిత్రాలు)” గ్రంథం ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యులు వివిధ జిల్లాల కురుమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్**




**చౌటుప్పల్ ఆగస్టు 2 వార్త వేదిక సూర్య**

స్థానిక పరిశ్రమలలో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు అని కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్ అన్నారు. ఆదివారం ఏఐవైఎఫ్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులు అనేక ఉద్యమాలు చేసిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని, సిపిఐఅ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఈ ప్రాంతంలో యువత గత ఢిల్లీ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగ అవకాశాల కోసం ఉద్యమించాలని, సమాజంలో జరిగే అసమానతలకు వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మాజీ అధ్యక్షులు బద్దుల సుధాకర్ ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఉడుత రాజు, ఏఐవైఎఫ్ నాయకులు బరిగెలవేణు, గుండెబోయిన భాస్కర్, బద్దుల సాయితేజ,టంగుటూరు కిరణ్ కుమార్, నీళ్ల రాము,భాను,తదితరులు పాల్గొన్నారు.

## 11న ఆలేరులో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

**- దళిత కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి**

**- దళితులపై దాడులు జరిగితే ఉపేక్షించేది లేదు**

**- ఏమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ**

**- మోటకొండూరులో జిల్లాలోని 17 మండలాలకు ఇన్‌చార్జుల ఎంపిక**



**మోటకొండూరు, ఆగష్టు 2(వార్త వేధిక సూర్య):–** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఈ నెల 11న ఆలేరులో నిర్వహించే ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత ప్రభుత్వం పదేళ్ల పాటు దళితబంధు పేరుతో దళితులను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పి హామీని నిలబెట్టుకోకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజాప్రతినిధులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఆయన.. దళితుల జోలికి వస్తే ఎమ్మార్పీఎస్ ఉపేక్షించదని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ కాల ంలో గజ్జె కట్టి, డప్పు భుజాన వేసుకొని పోరాటాల్లో ముందంజలో ఉన్నది మాదిగలేనని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీల్లో మాదిగులకు తగిన గుర్తింపునిచ్చి ముందు వరుసలో నిలబెట్టాలని కోరారు. అనంతరం మేడి పాపన్న మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లాలోని 17 మండలాలకు మరియు నియోజకవర్గాలకు నూతన ఇన్‌చార్జులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఉప్పలయ్య, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, ముద్దేపాక కృష్ణ, ఇటికాల ఆంజనేయులు, దుబ్బాసి శీను, ఇటికాల బాలరాజు, కూరెళ్ళ సైదులు, నాయకులు బోగారం మురళి, రత్నాకర్, పీటర్ బాబు, బొట్ల పరమేష్, చంద్రయ్య, అనిల్, సాయి, బొట్ల రాజు, కొల్లూరి సంపత్, బొట్ల మంగయ్య, కలకుంట్ల రమేష్, ఆడపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో బస్తీ దావకాన ఏర్పాటు చేయాలి

**- సిపిఎం పదో వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్**



**చౌటుప్పల్ ఆగస్టు 2 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో బస్తీ దావకాన ఏర్పాటు చేయాలని సిపిఎం వార్డ్ కార్యదర్శి కందగట్ల ఆనంద్ కోరారు. ఆయన ఆదివారం వార్తా వేదిక సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి వెళ్లాలంటే రోడ్ విస్తరణ పనులు జరుగుతుండడంతో ప్రభుత్వ దావకానకు వెళ్లాలంటే తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బస్తి దావకాన ఏర్పాటు చేస్తే ఇక్కడ చిన్నారులకు, ప్రజలకు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే చూపించుకునేందుకు వీలుంటుందని ఆనంద్ తెలిపారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి గతంలో పదో వార్డులో స్థలాన్ని పరిశీలించి చదును చేశారు. ఆ స్థలంలో బస్తీ దావకాన ఏర్పాటు చేస్తే 9,10, 11 వార్డుల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురైతే చూపించుకునేందుకు ఇబ్బందులు లేకుండా బస్తీ దావకాన ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.వెంటనే మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ స్పందించి బస్తీ దావకాన ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**